క్లుప్తంగా

హమ్మయ్య లెక్క తేల్చారు...!

యడ్లపాడు: యూనియన్ బ్యాంక్(యూబీఐ) యడ్లపాడుశాఖలో కుదవబెట్టిన బంగారంతో పరారైన అప్రైజర్ హరీష్ ఘటన నేపథ్యంలో కొనసాగుతున్న గోల్డ్‌లోన్ ఖాతాల తనిఖీ ప్రక్రియ శనివారం రాత్రి ముగిసింది. బ్యాంక్ ప్రాంతీయ అధికారుల సమక్షంలో నాలుగు రోజులుగా బ్యాంక్‌లోని గోల్డ్‌లోన్ ఖాతాలతో పాటు వారు బ్యాంకుల ఉంచిన వస్తువులపై ఆడిట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గతనెల 31వ తేదీ నుంచి బంగారు ఆభరణాల రుణాల్ని సైతం నిలిపివేసి మరీ చేసిన పరిశీలనలో గోల్డ్‌లోన్ తీసుకున్న ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది లేదని, వారి బంగారం పూర్తిస్థాయిలో భద్రంగా ఉందని నిర్ధారించుకున్నారు. బ్యాంక్‌లోని 1886 గోల్డ్‌లోన్ ఖాతాలను పూర్తిస్థాయి తనిఖీలు చేసి వాటిలో 50 ఖాతాల ద్వారా నకిలీ బంగారం ఉంచి రుణాలు పొందినట్లు గుర్తించారు. వీటి తాలూకు సదరు బ్యాంక్ ఇచ్చిన రుణాల విలువ రూ.93.43 లక్షలు కాగా, గతనెల 30న బ్యాంక్‌లో కుదవ పెట్టిన ఏడుగురు ఖాతాదారుల 304 గ్రాముల బంగారం విలువ రూ.11.27 లక్షలు వెరసి రూ.1,04,70,000 రుణం రూపేణ బ్యాంక్‌ను మోసగించినట్లు తేల్చారు. 2021 నాటి నుంచి ఇప్పటి వరకు అప్రైజర్ ఈ మోసానికి ప్రణాళిక ప్రకారం తెరతీసినట్లు వెల్లడించారు.

మోటార్ల దొంగలు అరెస్ట్

బొల్లాపల్లి : బండ్లమోటు పోలీస్ స్టేషన్‌లో శనివారం వినుకొండ రూరల్ సీఐ యు. సుధాకర్, ఎస్సై జి. రవికృష్ణ మోటర్ల చోరీపై విలేకర్ల సమావేశం నిర్వహించారు. దురలవాట్లకు బానిసైనా ముగ్గురు వ్యక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో చోరీలకు పాల్పడ్డారు. మండలంలోని పలుకూరుకు చెందిన సంపతి వెంకట యోగయ్య, పల్లెబోయిన చిన్న వెంకటేశ్వర్లు, షేక్ లాల్ హుస్సేన్‌లు ముగ్గురు వ్యక్తులు తమ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో రైతులకు సంబంధించి నీటి మోటర్లను చోరీ చేశారు.

సీనియర్ జట్ల ఎంపిక

చిలకలూరిపేటటౌన్: పల్నాడు జిల్లా సీనియర్ షూటింగ్‌బాల్ పురుష, మహిళల జట్లను శనివారం ఎంపిక చేశారు. పట్టణంలోని గ్రీన్‌వ్యాలీ స్కూల్‌లో 80 మంది బాలురు, 42 బాలికలు హాజరయ్యారు. వీరిలో 12 మంది పురుషులు, 13 మంది మహిళలతో కూడిన జట్లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చేబ్రోలు మహేష్, చైర్మన్ డాక్టర్ కొల్లా రామారావు, జిల్లా కార్యదర్శి షేక్ అమీర్ హుస్సేన్, జిల్లా పీఈటీ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాదర్‌మస్తాన్, పీఈటీలు ఏఎంజీ రాజు, నాగమణి, బొప్పూడి మనోహర్, సురేంద్ర పాల్గొన్నారు.


నూజెండ్ల మండలం ఉప్పలపాడులో పులిహోర పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా నాగిరెడ్డి


నరసరావుపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, నాయకులు


వినుకొండలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యోగివేమారెడ్డి సేవా సమితి సభ్యులు


గణపవరంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి

జనహృదయాల్లో సజీవుడు డాక్టర్ వైఎస్సార్

- భావి ప్రభుత్వాలకు పద నిర్దేశం చేసిన మహానేత
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- మహానేతకు ఘన నివాళి


చిలకలూరిపేట పార్టీ కార్యాలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్న మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: మహనీయులకు మరణం ఉండదని, ప్రజల గుండెల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఎప్పటికీ కొలువై ఉంటారని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి విడదల రజిని తెలిపారు. మహానేత వర్ధంతిని పురస్కరించుకొని ముందుగా చిలకలూరిపేట పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి శనివారం నివాళులు అర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్లు వలేటి వెంకటేశ్వరరావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, ఎంపీపీలు దేవినేని శంకరరావు, పిడతల ఝాన్సీ, తలతోటి రాణి, జెడ్పీటీసీ సభ్యులు కోడె సుధారాణి, కాట్రగడ్డ మస్తాన్‌రావు, ముక్తా వాసు, రాష్ట్ర ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి, వైఎస్సార్ సీపీ నాయకులు విడదల గోపీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట రూరల్‌లో...

నరసరావుపేట రూరల్: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాలను మండలంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోని మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వైద్య శిబిరాలతో పాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. రెడ్డినగర్‌లోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా దివ్యాంగుల విభాగ అధ్యక్షుడు కర్నాటి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఇద్దరు దివ్యాంగులకు ఈజీ ఛైర్స్ అందజేసారు. పేద మహిళలకు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో రెడ్డినగర్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ కోటపాటి రవీంద్రారెడ్డి, దొడ్డా లక్ష్మారెడ్డి, ఎస్.నాగిరెడ్డి, వెన్నా శ్రీనివాసరెడ్డి, గంటా కృష్ణారెడ్డి, వెన్నా రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే అల్లూరివారిపాలెంలో వైస్ ఎంపీపీ వెంపాటి వెంకటప్పారెడ్డి, సర్పంచ్ భవనం నర్సిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. దొండపాడులో సర్పంచ్ జక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కాకానిలో సర్పంచ్ అడపా ప్రసాద్, ఎంపీటీసీ దండా వీరాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతిరావు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. కోటప్పకొండ రెడ్ల సత్రం వద్ద వైఎస్సార్ విగ్రహానికి సత్రం కమిటి అధ్యక్షుడు కామిరెడ్డి నర్సిరెడ్డి, కార్యదర్శి చేగిరెడ్డి ఈశ్వరరెడ్డి, ఉపాధ్యక్షుడు కర్నాటి సాంబిరెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. అన్నదానాలు, అల్పాహారం పంపిణీ చేశారు. వాడవాడలా వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గణపవరంలోని వైఎస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, కౌన్సిలర్లు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈపూరు మండలంలో...

ఈపూరు: మహానేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమం మండలంలో కొచ్చర్ల తదితర గ్రామాల్లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు గోలి వెంకటేశ్వర్లు, జాగర్లమూడి సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.

బొల్లాపల్లి మండలంలో....

బొల్లాపల్లి: గ్రామగ్రామాన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డిని స్మరించుకున్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి గుర్తు చేసుకున్నారు.

వినుకొండలో...

వినుకొండ(నూజెండ్ల): మహానేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు, మార్కాపురం రోడ్డు, హనుమాన్‌నగర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతోపాటు ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: మహానేత, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మండలంలోని కారుమంచి, పోట్లూరు, వేల్పూరు. శావల్యాపురం, తదితర గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, అభిమానులు కార్యకర్తలు శనివారం నిర్వహించారు. శావల్యాపురం సెంటరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ భీమని అంకారావు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, ఎంపీటీసీ సభ్యులు పోతురాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు దేవనబోయిన వీరనారాయణ, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్, వైఎస్సార్ సీపీ నాయకులు కొణతం ఏరుకలరెడ్డి, చిట్టేటి రవి, జవంగుల బాబు, పొట్టిపాటి శ్రీను, ఈశ్వరయ్య, కొండారెడ్డి, జాలయ్య, దారా మోష పాల్గొన్నారు.

వినుకొండలో....

వినుకొండ(నూజెండ్ల) : వినుకొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

యోగివేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో...

సంక్షేమ ప్రధాత, పేదలపాలిట పెన్నిధి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని నియోజక వర్గ యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సమితి కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్, యోగి వేమన చిత్రపటాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించి, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సేవా సమితి అధ్యక్షులు ఆరె శివారెడ్డి, కార్యదర్శి పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, న్యాయవాది కర్నాటి చెన్నకేశవరెడ్డి, మాజీ అధ్యక్షులు మూలే వెంకటేశ్వరరెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నూజండ్ల ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గంధం బాలిరెడ్డి, మాజీ ఎంపీపీ ములకా రామతులసిరెడ్డి, మాజీ సర్పంచ్ కొత్త కృష్ణారెడ్డి, 31వ వార్డు కౌన్సిలర్ మునగాల లక్ష్మీరెడ్డి, ట్రెజరర్ యారం రామిరెడ్డి, గౌర్నింగ్ బాడీ సభ్యులు ఎం.సుబ్బారెడ్డి, ఎం. దశరథ రామిరెడ్డిలతోపాటు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

నూజెండ్ల మండలంలో....

నూజెండ్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నూజెండ్ల, రవ్వవరం, కొత్తకొత్తపాలెం, గాంధీనగరం, ఉప్పలపాడు, అప్పాపురం, మారెళ్లవారిపాలెం, రెడ్డిపాలెం, పాత చెరుకుంపాలెం, లింగముక్కపల్లి, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో మండల పార్టీ కన్వీనర్ నక్కా నాగిరెడ్డి ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాలులర్పించారు.

వినుకొండ రూరల్ మండలంలో....

వినుకొండ రూరల్ మండలంలోని విఠంరాజుపల్లి, నరగాయపాలెం, బ్రాహ్మణపల్లి, చాట్రగడ్డపాడు, నాగులవరం, చీకటీగలపాలెం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

నివాళి అర్పించిన ఎమ్మెల్యే బొల్లా

వినుకొండ(నూజెండ్ల): మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ఏనుగుపాలెం రోడ్డు, మార్కాపురం రోడ్డు, హనుమాన్‌నగర్‌లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతోపాటు ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేటలో...

నరసరావుపేట: మహానేత డాక్టర్ వైఎస్సార్ సంక్షేమ ఫలాల సృష్టికర్తని, ఆయన తర్వాత దాన్ని కొనసాగిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం నియోజకవర్గంలో మహానేత, ఉమ్మడి ఏపీ సీఎం డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమాలు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రకాష్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రకాష్‌నగర్ 60 అడుగుల రోడ్డు వైఎస్సార్ విగ్రహం వద్ద పేదలకు దుప్పట్లు, పలుచోట్ల నాయకులు ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగుల నింపాలని నిరంతరం తపన పడ్డ వ్యక్తి వైఎస్సార్ అన్నారు.


పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, జెడ్పీటీసీ సభ్యులు పదముత్తం చిట్టిబాబు, పిల్లి ఓబులురెడ్డి, స్వచ్ఛాంధ్ర, ముదిరాజు, గిరిజన, మాదిగ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఎస్.సుజాతాపాల్, ఇయం. స్వామి, పాలపర్తి వెంకటేశ్వరరావు, కందుల ఎజ్రా, ఏపీ రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఊర భాస్కరరావు, మాజీ కౌన్సిలర్లు మాగులూరి రమణారెడ్డి, వేలూరి సుబ్బారెడ్డి, యర్రంశెట్టి రాము, బుజ్జి, నెలటూరి మురళి, పుల్లంశెట్టి శ్రీనివాసరావు, సయ్యద్‌బాజి, కారుమంచి మీరావలి, నాయకులు మద్దిరెడ్డి నరసింహారెడ్డి, కొమ్మసాని కమలాకర రెడ్డి, ఎన్‌కే ఆంజనేయులు, హాలీవుడ్‌రఘు, సానికొమ్ము కోటిరెడ్డి, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, మద్దుల సుబ్బారెడ్డి, వరవకట్ట బాబు, బుజ్జి, షేక్ కరిముల్లా, మల్లెల అశోక్, పంగులూరి విజయకుమార్, గంటెనపాటి గాబ్రియేలు, పుష్పరాజు, కూరపాటి శ్రీనివాస రెడ్డి, ఆరుదల సాంబశివరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాజీ మంత్రి కాసు ఘననివాళి

నరసరావుపేట: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి తన గృహంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో....

రొంపిచర్ల: మండలంలోని విప్పర్ల, సంతగుడిపాడు, రొంపిచర్ల, రామిరెడ్డిపాలెం, కొత్తపల్లి, చాకలికుంట తండా, మాచవరం, రెడ్డిపాలెం, విప్పర్లపల్లి, మునమాక, వడ్లమూడివారిపాలెం, వీరవట్నం తదితర గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శిలా విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.


వనికుంటలో రాజన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు


రావులాపురంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తండ్రిని మించి.. తనయుడి పాలన

- సంక్షేమ రాజ్యంతో అన్ని వర్గాల్లో సంతోషం
- ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డితోనే మేమంటున్న ప్రజలు
- గడప గడపకు విశేష స్పందన
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని


లబ్ధిదారురాలికి సంక్షేమ పథకాలు వివరిస్తున్న మంత్రి విడదల రజిని

నాదెండ్ల: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సువర్ణపాలనను మించిపోయేలా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంలో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. గణపవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం ఆరో రోజు నిర్వహించారు. మూడో వార్డు, సీఆర్ కళాశాల సమీపంలోని జిల్లా పరిషత్ క్వారీ నుంచి వేలూరు రోడ్డులో చవిటిపాలెం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ నాలుగేళ్ళ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలౌతున్న తీరును ప్రజలతో ముచ్చటిస్తూ ముందుకు సాగారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు నామినేటెడ్ పదవుల్లో, ఇతర ప్రభుత్వ పదవుల్లో పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ ప్రతి సంక్షేమ పథకం వలంటీర్లతో లబ్ధిదారుల ఇళ్ళ వద్దకే నేరుగా అందిస్తున్నామన్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, మరోదఫా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా దీవించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు పిల్లి సాగర్‌బాబు, తులం సుధాకర్, షేక్ ఆదంవలి, లిఫ్ట్ ఇరిగేషన్ ఛైర్మన్ బొప్పూడి రామారావు, జెడ్పీ హైస్కూలు పీఎంసీ ఛైర్మన్ సూరా శంకరరెడ్డి, నాగేశ్వరరావు, సోంబాబు, శివాజీ, వెంకటరెడ్డి, ఫణిదపు శివ, గొడుగు ఆంజనేయులు, రాయపూడి రాజు, కాటా వెంకటేశ్వర్లు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ నన్నెబోయిన శ్రీనివాసరావు, పెనుమల భీమయ్య తదితరులు పాల్గొన్నారు.